సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 25, డిసెంబర్ 2023 పేజీలు - 8

మొట్టమొదటగా జిల్లా నుండి

# రాష్ట్ర వైద్య మండలికి డాక్టర్ శ్రీకాంత్ వర్మ



నల్లగొండ అర్బన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట వైద్య మండలికి తొలిసారిగా ఎన్నికైన మన నల్లగొండ జిల్లా వాసి డాక్టర్ శ్రీకాంత్ వర్మ. ఈ సందర్భంగా వారిని బిజెపి పట్టణ నల్లగొండ నాయకులు ఘనంగా సన్మానించారు. మున్ముందు ఇలాంటి పదవులు మరెన్నో అధిరోహించి ఎంతో ఎత్తుకు ఎదగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గాలి శ్రీనివాస్, భాషాపాక కిరణ్, శ్రీరస్తు మహేష్, శేఖర్, కృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కోమటిరెడ్డి, గుత్తా



**నల్లగొండ జిల్లా బ్యూరో**

విశ్వమానవాళికి తన ప్రేమ తత్వంతో వెలుగులు పంచిన కరుణామయుడు, ప్రేమమూర్తి క్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా నల్లగొండ నియోజకవర్గ, తెంగాణ రాష్ట్రంలోని క్రైస్తవులందరికీ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, సేవ, కరుణ, త్యాగం, క్షమాగుణం వంటి అత్యుత్తమ జీవన మార్గాలను మానవ సమాజానికి అందించి ఇతరుల కోసం జీవించడం అన్న కొత్త పలుకులను నేర్పిన క్రీస్తు జన్మదినం ఎంతో పవిత్రమైనది అన్నారు. ఏసుక్రీస్తు తన జీవితమే ఒక సందేశంగా జీవించిన కరుణామయుడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతామని స్పష్టం చేశారు. ఈ క్రిస్మస్ పండుగ క్రైస్తవులందరి జీవితాలలో వెలుగులు నింపాలని, క్రైస్తవులంతా క్రిస్మస్ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.



**నల్లగొండ జిల్లా బ్యూరో**

తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ సోదర, సోదరీమణులకు తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రతి మానవుడిలో ప్రేమ,క్షమగుణం పెంపొందాలి అనే క్రీస్తు ఆలోచన విధానం నిత్యం ఆచరణీయం అని ఆయన చెప్పారు. ప్రేమ, కరుణ ద్వారా మానవాళిలో ఆనందం నింపిన యేసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ఆయన తెలిపారు. విశ్వ మానవాళికి తన ప్రేమతత్వంతో వెలుగులు నింపిన కరుణామయుడని అన్నారు. శాంతియుత సమాజ స్థాపన కోసం తన రక్తం చిందించిన ధీశాలి యేసుక్రీస్తు అన్నారు. యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ పర్వదినాన్ని ప్రజలంగా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.

# ఎంపీగా నా కుమారుడు అమిత్ రెడ్డి పోటీకి సిద్ధం



## శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్లగొండ జిల్లా బ్యూరో**

నల్లగొండలోని తన నివాసంలో ఆదివారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆదేశిస్తే నల్లగొండ పార్లమెంట్ లేదా భువనగిరి పార్లమెంట్ నుండి తన కుమారుడు గుత్తా అమిత్‌రెడ్డి పోటీ చేస్తారన్నారు. తెలంగాణలో 4 జిల్లాలో మాత్రమే కాంగ్రెస్ కు అనుకూలంగా ఉంది. మిగతా జిల్లాలలో మిక్సుడ్ ఫలితాలు వచ్చాయి అన్నారు. హైదరాబాద్, మెదక్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ ఆదిపత్యం కనిపించిందన్నారు. ముఖ్య మంత్రిగా కేసీఆర్ ఉండాలని ప్రజలంగా అనుకున్నారు కానీ ఎమ్మెల్యేలు ఓడిపోవడం వల్ల ఫలితం తారుమారైంది అన్నారు. నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులపై కొత్తగా వచ్చిన ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలని నా వంతుగా ప్రాజెక్టులపై సూచనలు, సలహాలు అందించానని కొత్తగాఎన్నికైన ప్రభుత్వం ప్రోటోకాల్ ను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీలు ఇప్పట్లో అమలు సాధ్యం కాదని బిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో సృష్టించిన ఆస్తుల మీద మిగతా 2లో

తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆద్వర్యంలో

# సెమీ క్రీస్మస్ వేడుకలు



భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ ః యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని రహదారి బంగ్లాలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆద్వర్యంలో సెమీ క్రీస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యూనియన్ ఆద్యక్షులు షానూర్ బాబా ఆద్వర్యంలో కేక్ కట్ చేసి జిల్లా క్రైస్తవ జర్నలిస్టులు సూర్య పేపర్ జిల్లా స్టాఫర్ చిన్నాబత్తిని.మత్యాస్,బైరపాక .సిరిల్‌కు క్రీస్మస్ శూభాకాంక్షలు తెల్పారు. ఆనంతరం మాటలాడుతు యేసు క్రీస్తు ఈలోకంనకు పాపులన రక్షించుటకు జన్మించారని, పాపుల కోసం సిలువలో మరణించినారని,అయన చూపిన ప్రేమ,అనురాగం, అప్యాయతలను నేటి సమాజంలోని ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. కులమతాలకు అతీతంగా ప్రపంచం అంతట ఈ క్రీస్మస్ పండుగను జరుపుకుంటున్నారని,ప్రపంచంలోనే అతి పెద్ద మతంగా ఉన్నదని,తనకు ఈ అవకాశం కల్గినందుకు కృతజ్ఞతలు తెల్పుతున్నానని అన్నారు. ఈ సెమీ క్రీస్మస్ వేడుకలలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ ఖాజా ఫసియుద్దిన్, జిల్లా గౌరవ యూనియన్ అధ్యక్షులు చిన్నాబత్తిని మత్యాస్, జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక.సిరిల్, భువనగిరి పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ రావు,జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ పాషా, గుర్రాల శివ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టెలి కాన్ఫరేన్స్‌లో పాల్గోన్న కలెక్టర్ హనుమంతు కే.జెండగే



భువనగిరికలెక్టరేట్ మేజర్‌న్యూస్ఃఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ సచివాలయంలో అన్ని జిల్లా కలెక్టర్లతో ఏర్పాటు చేసిన టెలి కాన్ఫరేన్స్‌లో యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే, జిల్లా స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి తదితర అధికారులు పాల్గోన్నారు.

# ఆదరణ చూసి ఓర్వలేక అక్రమ కేసులు

వివరాలు 8లో


# మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన మెడికల్ జాక్ చైర్మన్ శ్రీను రాథోడ్





హాలియా, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర రాజనర్సింహ, నీటిపారు దల శాఖ పౌరసరఫరాల మంత్రి ఉత్తంకు మార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన మెడికల్ జాక్ చైర్మన్ - నర్సింగ్ అఫీసర్ అసోసియేషన్ అద్యక్షులు శ్రీను రాథోడ్, పుష్ప గుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖలో ఉన్నా సమస్యల పై మంత్రి సానుకులంగా స్పందించారు. విద్య, ఆరోగ్య, నిరుద్యోగ విషయంలో నా వంతు నేను కృషి చేస్తానని ప్రజలు సహకరించాలని అన్నారు.

# చండూరు మరియానికేతన్ క్రిస్మస్ సంబరాలు



చండూర్, మేజర్‌న్యూస్ : స్థానిక చండూరు మున్సిపాలిటీలోని మరియా నికేతన్ స్కూల్‌లో ఆదివారం రోజున క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి. వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకలు అయితరాజు మల్లేష్, పత్రిక విలేకరులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు హాజలు అయ్యారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ దోటి వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ గురించి ఆయన చిన్న నాటి క్రిస్మస్ పండుగ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆట, పాటలతో, నృత్యాలతో అందరినీ ఆనందింప జేశారు. ఈ సందర్భంగా సిస్టర్స్, ఉపాధ్యాయు బృందంతో కేక్ కట్ చేసి విద్యార్థులకు, తల్లిదండ్రులకు వేడుకలో పాల్గొన్న అందరికీ స్వీట్స్, చాక్లెట్స్ పంచడం జరిగింది. ప్రిన్సిపాల్ సిస్టర్ కిరణ్‌కుమారి మాట్లాడుతూ అతిథిగా వచ్చిన వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, అందరూ సంతోషంగా ఉండాలని కోరుతూ, క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేషనల్ సైన్స్ టీచర్ వర్క్‌షాప్‌లో శ్రీనివాస్



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : శాలిగౌరారం లోని పెర్కకొండారం గ్రామ జడ్పీహెచ్ఎస్ జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు గెండల శ్రీనివాస్ హర్యా నా రాష్ట్రంలోని ఫరీదాబాద్‌లొ జనవరి 17 నుండి 20 వరకు నిర్వహించే నేషనల్ సైన్స్ టీచర్ వర్క్‌షాప్‌లో పాల్గొనడానికి ఆహ్వానం అందినట్లు తెలిపారు. ప్రతిష్టాత్మక సైన్స్ ఫెస్టివల్‌లో పాల్గొనే అవకాశం శ్రీనివాస్‌కు రావడంపై హెచ్ఎం మందుల సైదులు, డైట్ సిపిడి సెల్ సభ్యులు కె.బాలరాజు, ఏ రాజేందర్, సిహెచ్ శేషు, ఏ సైదిరెడ్డి, డాక్టర్ సాగర్ల సత్తయ్య, తుల శ్రీనివాస్, ఎండి యుసుఫుద్దీన్, గౌతమి, ఇమ్మడి రాము తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీగా నా కుమారుడు అమిత్ రెడ్డి పోటీకి సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

స్వేదపత్రం విడుదల చేస్తుందన్నారు. పార్లమెంట్ పై పొగ బాండు దాడి భద్రతల్లో లోపాలనే స్పష్టంగా చూపిస్తోందన్నారు. ప్రభుత్వాలు రాష్ట్ర భవిష్యత్ గురించి, అభివృద్ధి కోసం పనిచేయాలి కాని పట్టుదలకు బోయి చతికలపడొద్దన్నారు. ఆరోపణలు లేని ప్రభుత్వాలు దేశంలో లేవని అలాగే బిఆర్ఎస్ ప్రభుత్వం పై కూడా ఆరోపణలు చేస్తున్నారని ఏ ప్రభుత్వమైనా హుందా తనంగా వ్యవహరించాలని కోరారు.

# దశదినకర్మలో పాల్గొన్న కంచర్ల

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నేడు నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, తిప్పర్తి మండలం సర్వారం గ్రామానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు దారమళ్ళ చంద్రశేఖర్, దశదినకర్మలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి అని వారి హఠాన్మరణం తనకు చాలా బాధ కలిగించిందని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలన్నారు. మాడుగులపల్లి ఎంపీపీ పోకల శ్రీవిద్య రాజు, తిప్పర్తి మాజీ జడ్పిటిసి తండు సైదులు గౌడ్, సీనియర్ నాయకులు బకరం వెంకన్న, కందుల లక్ష్మయ్య, కందిమల్ల నరేందర్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్మ గిరి, గుర్రం వెంకట్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సర్వారం స్థానిక నాయకులు తగుళ్ళ శీను,రాచమళ్ళ వెంకన్న, గంట అంజయ్య, కొమ్మనాగోని అంజయ్య దారమళ్ళ యాదయ్య, బ్రహ్మాచారి వెంట ఉన్నారు.

# అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ మంత్రి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మాడుగులపల్లి మండలం మర్రిగూడెంలో పూర్వపు ఎడిటర్, సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ కట్టా శేఖర్ రెడ్డి మాతృమూర్తి జానమ్మ (94) అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, నల్గొండ మున్సిపల్ ఛైర్మన్ మందడి సైదిరెడ్డి పాల్గొన్నారు.

# రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి


## జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు గోశిక వినయ్



చౌటుప్పల్, మేజర్ న్యూస్ : రాజకీయాల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఉన్న సామర్థ్యాన్ని బట్టి రెండో విడత మంత్రివర్గ విస్తరణలో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు గోశిక వినయ్ అన్నారు. ఆదివారం తాను పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ మునుగోడు నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించి చారిత్రాత్మక తీర్పునిచ్చారని అన్నారు. కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా వెంటనే స్పందించే నాయకుడు అని అన్నారు. అటువంటి వ్యక్తికి మంత్రివర్గంలో స్థానం కల్పిస్తే మునుగోడు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతారని ధీమా వ్యక్తం చేశారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

# ఎమ్మెల్యే బాలునాయక్‌కు ఘన సన్మానం



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : వాసవి మాత కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కృతజ్ఞత సమావేశంలో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్‌ని కొండమల్లేపల్లి మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానం జరిపారు. ఈ సందర్భంగా నినాదాలు నాయక్ మాట్లాడుతూ నాపై కృతజ్ఞత అభిమానంతో మీరందరూ ఆదరించి మండలంలో కొండమల్లేపల్లి పట్టణంలో భారీ మెజార్టీ ఇచ్చినందుకు మీకు ఎంతో రుణపడి ఉంటానని, ఎలాంటి సమస్య వచ్చినా మీకు అండగా ఉంటా అన్నారు. ఈ సమావేశం హాజరైన ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిని, దేవరకొండ మున్సిపాలిటీ చైర్మన్ అల్లంపల్లి నరసింహా ను, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుదర్ రెడ్డి, దేవాలయం చైర్మన్ నాయిని మాధవ రెడ్డి, ఉప సర్పంచ్ సురేష్, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లులను సైతం శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు, ఆర్య వైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో

# అయ్యప్ప మాలదారులకు అన్నదానం

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీ అయ్యప్ప స్వామి మాలదారుల నిత్య అన్నదానం కార్యక్రమం లో భాగంగా గురువారం అయ్యప్ప మాలదారులకు ఉప్పునూతల శ్రీశైలం - సంతోష దంపతులు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలదారులకు అన్నదానం చేయడం మా పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చెరుకు అశోక్ గౌడ్, తొర్పునూరి నర్సింహ గౌడ్, సవుడోజు మల్లేష్ చారి, కల్లెం నాగరాజు గౌడ్, చేవగొని మహేష్ గౌడ్, బత్తుల మల్లేష్ గౌడ్, చెరుకు రాము, వంగూరి శ్రీను, కొత్తోజు వెంకట్ చారి, పొల్దాస్ రాజేష్, చేవగొని గణేష్, తొర్పునూరి రవి గౌడ్, సన్నిదానం స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ : పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ - బ్రహ్మత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు. కమ్యూనిస్టుల దృష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది. ఆ బాధలు ఏంచేస్తే పోతాయో లక్ష్యం నిర్ణయించుకోవాలి. బాధలు లేని సమాజం కోసం పాటు పడాలి. ఏదీ తనంత తానై నీదరికిరాదు శోధించి సాధించాలి అదే ధీరగుణం అంటాడు శ్రీశ్రీ. అందుకే ఆదర్శ సమాజ నిర్మాణానికి అందరం అంకితమవుదాం. అలిశెట్టి ప్రభాకర్ అన్నట్టు అన్నం ముద్దలాంటి ఆశయాన్ని అందరం కలిసి, పంచుకుందాం. యుద్ధరంగమైన జీవితాన్ని ఒక్కటిగానే ఎంచుకుందాం.



## ఉప్పల్ ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా సిద్ధార్థ అపార్ట్‌మెంట్ వాసులు



కాప్రా,మేజర్ న్యూస్ :రామంతపూర్ డివిజన్ సిద్ధార్థ అపార్ట్మెంట్ వాసులు ఆదివారం ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసి తమ అపార్ట్మెంట్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించడం జరిగింది.దానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు గంధం నాగేశ్వరరావు , సిద్ధార్థ అపార్ట్మెంట్ వాసులు పాల్గొన్నారు.

## అపర చాణక్యుడు పీవీ : సామాజిక సంఘ నాయకుడు



అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః అపర చాణక్యుడు , ప్రపంచ భాషల్లో ప్రవీణులు.భారత ఆర్థిక సంస్కారణల రూప శిల్పి, దేశ మాజీ ప్రధాని, స్వర్గీయ పి.వి. నరసింహ రావు 17వ వర్ధంతి,తెలుగు ప్రజలకే కాకుండా దేశ ప్రజలు విచారించ దగ్గ విషయం అని అరుంధతియ అనాధ వృాఎరులక సేవా సంఘం, ప్రముఖ సామాజిక వేత్త,వ్యస్థాపక అధ్యక్షులు,మాతంగి హనుమయ్య విచారం వ్యక్తం చేశారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ, విదేశాంగ విధానంలో అనేక మార్పులు తీసుకు రావడమే కాకుండా, విధద దేశాలతో సత్ సంబంధాలు , భారత విధానం పయిన తనదయిన ముద్ర పి. వి వేశారని తెలీకమ్యూనికేషన్ రంగంలో విప్లవా త్మక సంస్కరణనలుతీసుకొచ్చారని నేడుప్రజలు వాడుతున్న సెల్ ఫోన్ లు పీవి చాలువేఅని హనుమయ్య కొనియాడారు. ఆ కాలంలో దేశంఎదుర్కంటున్న అనేక సమస్య నుండి బైటకి తీసుకొచ్చిన అపర చాణక్య నీతి ఆయన సొంతం అన్నారు. నేటి రాజకీయ నాయకులు పి. వి ని ఆదర్శంగా తీసుకోవాలని పిలువు నిచ్చారు.

## ఎన్జీఓస్ కాలనీలో ప్రవచన సప్తాహం కార్యక్రమం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం భక్త సమాజం, దర్మాచార్య, హిందూ ధర్మ ప్రచార పరిషత్, తిరుమల తిరుపతి దేవస్థానములు వారి సంయుక్త ఆధ్వర్యంలో ఎన్జీఓస్‌కాలనీ లోని శ్రీ చంద్ర కళా వేదిక పై ఈ నెల 24 నుండి ప్రవచన సప్తాహము కార్యక్రమములు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి, సుగ్గున శ్రీ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం 6.30 గంటల నుండి 7.30గంటల వరకు జరిగే సప్తాహము కార్యక్రమాలలో భాగంగా ఈనెల 24న డా. నారుమంచి శ్రీ రామచంద్రమూర్తి చే సీతా కళ్యాణము, 25వ తేదీ సోమవారం సాయంత్రం గాజుల సత్యనారాయణమూర్తిచే సుందర కాండ, 26న మద్దిరాజు జనార్దన్‌రావుచే సంక్షేప రామాయణం, 27వ తేదీ బుధవారం వేముల రాజేశ్వర్‌రావుచే భక్త ప్రహ్లాద, 28 గురువారం సుగ్గున శ్రీరాములు చే రుక్మిణీ కళ్యాణం, 29 శుక్రవారం చెరువు పినాకపాణి శర్మ చే పార్వతీ కళ్యాణం, 30 వతేదీ శనివారం రోజు డా. కుప్పా శ్రీనివాస శాస్త్రిచే లక్ష్మి కళ్యాణం ప్రవచన కార్యక్రమం ఉంటుందని వారు తెలియజేశారు. భగవంతునిపై భక్తి కలిగిన వారిని భాగవతులంటారని, భక్తి అనగా భగవంతునికై ప్రేమ, ఏడు రోజులు పై ప్రవచనములను విని భగవంతుని కృపకు ప్రాతులు కావాలని వారు కోరారు. తెలంగాణ రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య వారి సహకారంతో నిర్వహిస్తున్న ఈ ప్రవచన సప్తాహం కార్యక్రమంలో కాలనీల వాసులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్బంగా మూర్తి, సుగ్గున శ్రీ రాములు విజ్ఞప్తి చేశారు.

## జ యువత చరణ్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః స్వర్గీయ మాజీ ప్రధాని చరణ్ సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని భారత జాతీయ లోక్‌దళ్ (ఓంప్రకాష్ చౌతలా) పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పుళ్లూరి వెంకట రాజేశ్వర్ రావు పిలుపునిచ్చారు. చరణ్‌సింగ్ జయంతి సందర్భంగా హిమాయత్ నగర్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పుళ్లూరి మాట్లాడుతూ రైతులకు మేలు చేసే కార్యక్రమాలతో ఆయన తనదైన శైలి చూపించారని, అందుకు గాను ఆయన జయంతి రోజును రైతు దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఆయన చూపిన మార్గంలో యువత రాజకీయాల్లోకి రావాలని, దేశ భవిష్యత్తు వారిపైనే ఆధారపడి ఉందని పుళ్లూరి వెంకటరాజేశ్వర్ రావు తెలిపారు.

# మహావీర్ హాస్పిటల్స్ అద్భుతం











హైదరాబాద్, మేజర్‌న్యూస్ : హైదరాబాద్‌కు చెందిన ఎన్‌జీవో భగవాన్ మహావీర్ జైన్ రిలీఫ్ ఫౌండేషన్ ట్రస్ట్ (బిఎంజెఆర్‌ఎఫ్‌టి) రికార్డు స్థాయిలో 13.72 లక్షల డయాలసిస్‌లను చేసింది. ఒక సోషల్ ఆర్గనైజేషన్ అయి ఉంది అత్యధిక డయాలసిస్‌లను నిర్వహించి మరో ప్రపంచ రికార్డును సృష్టించింది. ఇది 14 అక్టోబర్ 2021న ఒక మిలియన్(పది లక్షల) డయాలసిస్ మైలురాయిని దాటింది, ఇప్పుడు 13, 72,798కి చేరుకుంది. ఇతర విజయాలు 9,64, 154 ఎరిత్రోపోయిటిన్ ఇంజెక్షన్లు రాయితీలో ఇవ్వడం, ఐరన్ ఇంజెక్షన్లు 5,22,120, ఒకార్‌నిట్ ఇంజెక్షన్లు రాయితీలో ఇవ్వడం జరిగింది. ఈ 14-సంవత్సరాల ప్రయాణంలో 3,49,107 డయాలిసిస్ సేవలను తగ్గింపు ధరలలో చేసింది . ఇది ఇప్పటివరకు 6,986 మంది రోగులకు మద్దతు ఇచ్చింది. మందులతో 8,812 రోగులకు మద్దతు ఇచ్చింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, మహావీర్ హాస్పిటల్ రీసెర్చ్ సెంటర్‌లోని 24 డయాలసిస్ మెషీన్లను, కూకట్‌పల్లిలోని రామ్‌దేవ్‌రావు హాస్పిటల్‌లోని 12 డయాలసిస్ మెషీన్లను అత్యాధునిక డయాలసిస్ మెషీన్లతో భర్తీ చేసింది. ఈ డయాలసిస్ మెషీన్లు రోగులకు సబ్సిడీ డయాలసిస్ కోసం ఉద్దేశించబడ్డాయి, కార్పొరేట్ ఆసుపత్రులలో రూ. 1200/- నుండి 3000/- వసూలు చేస్తే కేవలం రూ. 300/- మాత్రమే ఇక్కడ చెల్లించాల్సి ఉంటుంది. ఈ కొత్త యంత్రాలను దాతలు విరాళంగా ఇచ్చారు. దాతలకు మొత్తం రూ.2.52 కోట్లు వీటి కోసం ఖర్చు చేశారు. జంట నగరాల్లోని 1300 మందికి పైగా రోగులకు ప్రతి నెలా ట్రస్ట్ డయాలసిస్ సేవలను అందిస్తుంది. నవంబర్ 2023 నాటికి, ట్రస్ట్ 1372798 డయాలసిస్ సెషన్లను చేసింది. రోగులకు 109 కోట్లకుపైగా ఆదా చేయబడింది.గత 14 ఏళ్లలో వివిధ మహావీర్ డయాలసిస్ సెంటర్లలో 215 డయాలిసిస్ యంత్రాలను ఏర్పాటు చేసింది.హైదరాబాద్‌లోని మాసాబ్‌టాంక్‌లోని మహావీర్ హాస్పిటల్ రీసెర్చ్ సెంటర్‌లోని ఏసీ గార్డ్స్‌లో ఆదివారం ఉదయం జరిగిన కార్యక్రమంలో 36 యంత్రాల పునఃప్రతిష్ఠ చేశారు. ఈ కార్యక్రమంలో (బిఎంజెఆర్‌ఎఫ్‌టి) ఛైర్మన్ పిసి పరాఖ్, మహావీర్ హాస్పిటల్ ఛైర్మన్ మహేందర్ రాంకా గౌరవ అతిథులు గౌతమ్ పోకర్ణ ఛైర్మన్ - పోకర్ణ గ్రూప్, శివ ప్రకాష్ బన్సల్ పరోపకారి పారిశ్రామికవేత్త, మహేందర్ చోరాడియా పరోపకారి పారిశ్రామికవేత్త కూడా పాల్గొన్నారు. పదహారు మంది ట్రస్టీలు గౌతమ్ చంద్ చోర్డియా, సతీష్ ఖివ్సరా, ఇందర్ చంద్ జైన్, రికాబ్ పరాక్, రాజేందర్ కుమార్ దుగూర్, స్వరూప్ చంద్ కొఠారి, అశోక్ కొఠారి, సునీల్ పహాడే, సురేష్ సురానా, వినోద్ కిమ్టీ, శాంతి భాయ్ షా, ప్రశాంత్ శ్రీమల్, హనుమాన్మల్ కుమార్ పట్నీ, సువీర్‌చంద్ కుమార్ పట్నీ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పీసీ పరాఖ్ మాట్లాడుతూ రెండు డయాలసిస్ కేంద్రాలను అత్యాధునికంగా, సాంకేతికంగా అత్యాధునిక యంత్రాలతో నూతనంగా పునరుద్ధరించామన్నారు. మానవ జాతికి మూలస్తంభాలలో ఆరోగ్యం ఒకటి. ఒక సర్వే ప్రకారం, సరసమైన ఖర్చుతో నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో బంగ్లాదేశ్, పాకిస్తాన్ కంటే మనం చాలా వెనుకబడి ఉన్నాము. హెల్త్‌కేర్ డెలివరీలో మూడు నమూనాలు ఉన్నాయి-ప్రభుత్వ, కార్పొరేట్, ట్రస్ట్ ఆసుపత్రులు మన లాంటివి, అని ఆయన చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులు కొన్ని ఉన్నాయి. ఎల్లప్పుడూ వనరుల కొరత ఉంటుంది వాటికి . కార్పొరేషన్లు భరించలేనివి. లాభాపేక్ష లేని ట్రస్ట్ ఆసుపత్రులు మాత్రమే సరసమైన ధరల్లో ఉపయోగకరంగా ఉంటున్నాయి.గత 14 సంవత్సరాలుగా రూ. 300/-లకు డయాలసిస్ అందిస్తున్నామని పిసి పరాఖ్ తెలిపారు. ఖర్చులు పెరిగినా ధర మాత్రం పెంచలేదు అని ఆయన తెలిపారు. కిడ్నీ ఫెయిల్యూర్ మొత్తం కుటుంబాన్ని అప్పుల్లో పడేస్తుందని ట్రస్టీలలో ఒకరైన ఇంద్రచంద్ జైన్ అన్నారు. డయాలసిస్ అవసరమయ్యే కిడ్నీ రోగికి ప్రతి నెలా రూ. 50,000/- నుండి రూ. లక్ష వరకు చెల్లించాల్సి ఉంటుంది. కుటుంబ పోషణకు ఇది పెనుభారం. ఆరు డయాలసిస్ యంత్రాలతో ఆరుగురు రోగులతో మేము మా ప్రయాణాన్ని ప్రారంభించాము. మేము రోజుకు 600 డయాలసిస్లకు చేరుకున్నాము. సబ్సిడీ డయాలసిస్లతో పాటు, (బిఎంజెఆర్‌ఎఫ్‌టి) ఎరిత్రోపోయిటిన్, ఐరన్ సుక్రోజ్, లెవోకార్నిటైన్, డయాలసిస్ కిట్ల ఇంజెక్షన్లను కూడా అధిక రాయితీ ధరలకు అందిస్తుంది.2009లో నగరంలోని 16 మంది సారూప్య జైన మిత్రులచే స్థాపించబడిన ట్రస్ట్ కార్పొరేట్ ఆసుపత్రులలో రు. 14 సంవత్సరాల క్రితం ప్రారంభించబడినది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మాట్లాడే చాలా పెద్ద మానవతా సేవగా మారింది. ఇందులో 215 డయాలసిస్ మెషీన్లు ప్రతిరోజూ దాదాపు 600 డయాలసిస్ సెషన్లను నిర్వహిస్తున్నాయి.ఆలేరు జడ్చర్లలో రెండు మినహా హైదరాబాద్‌లోని 10 వేర్వేరు ప్రదేశాలలో మరియు 3 అసోసియేట్ ఆసుపత్రులలో ఈ సేవ అందించబడుతుంది. దీంతో రోగులపై ఆర్థిక భారం తగ్గింది. కులం, మతంతో సంబంధం లేకుండా సమాజంలోని ఆర్థికంగా బలహీనమైన సభ్యులకు సరసమైన ఆరోగ్య సంరక్షణను అందించడానికి ట్రస్ట్ స్థాపించబడింది.

## “మౌంట్ హెర్మోన్ ప్రేయర్ హౌస్”లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: క్రిస్మస్ సందర్భంగా బోరబండ రాజ్‌నగర్‌లోని “మౌంట్ హెర్మోన్ ప్రేయర్ హౌస్” నందు పాస్టర్లు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నవీన్ యాదవ్, జిహెచ్‌ఎంసి జనరల్ సెక్రెటరీ బి. భవానీశంకర్‌లు పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా పాస్టర్లతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నవీన్‌యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మొదటిగా జరుపుకునే క్రిస్మస్ పండుగ అని, క్రిస్టియన్లు సంతోషంగా క్రిస్మస్ జరుపుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించిందని తెలుపుతూ, నేడు చర్చిలలో నిర్వహించే ప్రార్థనల్లో భాగంగా ప్రజలందరి తరపున ప్రార్థనలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బోరబండ డివిజన్ ప్రెసిడెంట్ బి. అశోక్, వినాయక్‌రావునగర్ ప్రెసిడెంట్ కుమార్, రాజ్‌నగర్ ప్రెసిడెంట్ నర్సింహ, పిఎస్ కెఆర్ ఇస్సాక్, పిఎస్ డి. సురేశ్ బాబు, పిఎస్ జాన్ డేవిడ్, రవి ఆంథోని, ప్రవీణ్, లకాన్, రాకేష్, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

సూర్య


### కాంగ్రెస్ పాదయాత్రకు

# ఘన స్వాగతం పలికిన చల్లగురుగుల రఘుబాబు




భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ : షాద్‌నగర్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి ఈర్లపాటి శంకర్ గెలిచిన సందర్భంగా కార్యకర్తలు మరియు నాయకులు షాద్‌నగర్ నుండి పవిత్ర పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టకు పాదయాత్రగా పోవుతున్న సందర్భంగా భువనగిరి కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు చల్లగురుగుల రఘుబాబు ఆద్వర్యంలో ఘన స్వాగతం పలికినారు భువనగిరి పట్టణంలో వారితో పాటు భువనగిరిలో పాదయాత్ర నిర్వహించినారు. ఈ పాదయాత్రలో గుమ్మెడెల్లి రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

### మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజుచే

# కాంటెస్టెడ్ ఎమ్మెల్యే లోకనబోయిన రమణ ముదిరాజ్‌కు సన్మానం



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : హైదరాబాదులోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్ లో జరిగిన మేదో మదన సదస్సులో నాగార్జునసాగర్ ఎమ్మెల్యేగా బీఎస్పీ బహుజన మాజ్ పార్టీ తరఫున పోటీ చేసిన లోకనబోయిన రమణ ముదిరాజ్‌ను ముదిరాజ్ సామాజికవర్గం నుండి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే ఆకిటి శ్రీహరి ముదిరాజ్ ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా లోకనబోయిన రమణ ముదిరాజ్ మాట్లాడుతూ వాకిటి శ్రీహరి ముదిరాజ్‌కు ధన్యవాదాలు తెలుపుతూ ముదిరాజ్‌ల చిరకాల కోరిక బీసీ ఏ విషయమై ముదిరాజ్ ముఖ్య నాయకులతో కూడిన కమిటీని సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం కావడానికి అనుమతి తీసుకోవాలని కోరుతూ రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో ఓటు బ్యాంకు కలిగిన ముదిరాజ్ కులం రాజకీయంగా ఇంకా ఎంతో వెనుకబడి ఉందని ముదిరాజ్ జాతి యువత చైతన్యవంతమై ముదిరాజ్‌లు ఎక్కడ పోటీ చేసిన పార్టీలకతీతంగా గెలిపించుకోవాలన్నారు త్వరలో జరిగే ఎంపీ ఎలక్షన్స్ లో ముదిరాజులకు అన్ని పార్టీల నుండి టికెట్ల విషయంలో ఒత్తిడి పెంచి ఎంపీ టికెట్లు ఇప్పించుకొని పట్టున్న నియోజకవర్గాల్లో మూకుమ్మడిగా ఓట్లు వేసి గెలిపించాలనీ రెండు మూడు నెలల్లో జరిగే సర్పంచ్ ఎలక్షన్స్ లో ఎంపిటిసి ఎంపీపీ జడ్పిటిసిలను అత్యధిక స్థానాల్లో రాష్ట్రా వ్యాప్తంగా కైవసం చేసుకొని సంస్థగతంగా ముదిరాజ్ జాతిని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మేదో మదన సదస్సును ఏర్పాటు చేసిన గుండ్లపల్లి శ్రీనివాస్, అల్లుడు జగన్, ఉప్పరబోని రంజిత్, ఆకుల రాజేష్ ముదిరాజులను అభినందించారు. ఈ కార్యక్రమనికి విచ్చేసినటువంటి నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# తెలంగాణలో 17 ఎంపి సీట్లకు 16 ఎంపి సీట్లు గెలుచుకుందాం

### - పి.వి శ్యాంసుందర్ రావు



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : "విజన్ భువనగిరి -2024"పేరుతో ప్రజలలోకి పోవాలని యాదాద్రిభువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షులు పి.వి శ్యాంసుందర్ రావు అన్నారు. ఆదివారం భువనగిరి కేంద్రంలోని రహదారి బంగ్లాలో భువనగిరి పట్టణ శాఖ, పట్టణ అధ్యక్షులు ఉమా శంకర్ ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్ రావు పాల్గొని మాటలాడుతు తెలంగాణ రాష్ట్రంలో రాబోయో పార్లమెంట్ ఎన్నికలలో రాష్ట్రంలోని 17 ఎంపి సీట్లకు గాను 16 ఎంపి సీట్లను గెలుచుకోవాలని,అందుకు కావాలసిన 'విజన్ భువనగిరి పార్లమెంట్'పేరుతో ప్రజలలోకి పోవాలని,ప్రజలను కలువాలని, ప్రజల సమస్యలపై పోరాటాలను నిర్వహించాలని తెల్పారు.ప్రజల చెంతకు మోడి పాలనను తీసుకుపోవాలని తెల్పారు. అందుకు భువనగిరి నియోజక వర్గంలో ప్రజలు ఎదుర్కోంటున్న మూసి ప్రక్షాళనను కేవలం కేంద్రంలోని బిజెపి మోడి పాలనలోనే సాధ్యం అవుతుందని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఎంతైన ఉన్నదని తెల్పారు. అందుకు డిసెంబర్-29వ తేదిన భువనగిరి పట్టణంలోని ఎస్ఎల్ఎన్ఎస్ కన్వెన్షన్ హల్ నియోజక వర్గంలోని వివిధ రంగాలకు సంబందించిన నిపుణులను పిలిపించి,ప్రజలకు భువనగిరి ఆసేంబ్లీలో ఎదుర్కోంటున్న సమస్యలపై వారిచేత వివరించాలని తెల్పారు. అందుకు వారి సూచనలను, సలహాలను తీసుకుని ప్రజల చెంతకు పోయి వివరించాలని తెల్పారు. గతంలో కాంగ్రేస్ పార్టీగాని, గత 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీగాని సరైన చర్యలు తీసుకోలేదని, అందుకు సాగు నీరు కలుషితమై, పంటల దిగుబడి సరిగా రైతులకు అందలేదని తెల్పారు. కాలుషంను నివారించడానికి కేవలం గోదావరి నీటితోనే సాధ్యం అని తెల్పారు. ఈ కార్యక్రమములో దాసరి మల్లేశం, లక్ష్మణ్, రవింధర్,చందా మహేందర్ గుప్తా, పిట్టల ఆశోక్ తదితరులు పాల్గోన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని చండూరు రోడ్‌లో అయ్యప్ప దేవాలయం వద్ద మండల అయ్యప్ప స్వాములు నిర్వహించిన మహా పడిపూజ మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తి భావంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నారబాయిన రవి ముదిరాజ్, డీసీసీబీ డైరెక్టర్, పిఎసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పిటిసి జాతులు అంజయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, కొంపల్లీ సర్పంచ్ జాల వెంకన్న యాదవ్, పాల్వాయి చెన్నారెడ్డి, తాటికొండ సైదులు, పందుల భాస్కర్, యువ నాయకులు మేకల ప్రమోద్ రెడ్డి, పాల్వాయి జితేందర్ రెడ్డి, సాగర్ల లింగస్వామి, ఎండి అన్వర్, నకిరికంటి యాదయ్య గౌడ్, జంగిలి నాగరాజు, పవన్, గురుస్వామి బొడ్డు యాదయ్య, పండితులు నవీన్ చారి పాల్గొన్నారు.

# మీ సమస్యలు నా దృష్టికి తీసుకురండి పరిష్కరిస్తాం

### - నన్ను ఆదరించారు నేను అండగా ఉంటాను
### - గెలుపుకు సహకరించిన అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు
### - అమ్మవారి సాక్షిగా అభివృద్ధి చేస్తాను
### - శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్

కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మీరందరూ నన్ను ఆదరించారు, అక్కున చేర్చుకున్నారు. భారీ మెజార్టీతో గెలిపించారు. మీ ఆధార అభిమానాలు నాపై చూపించినందుకు మీ అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అంటూ దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడమే కాకుండా మీకు ఏ సమస్య ఉన్న నా క్యాంపు ఆఫీసు డోర్లు ఎప్పుడు తెరుచుకొనే ఉంటాయని నేరుగా నన్నే కలవచ్చు అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఊరే జనార్దన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ పాల్గొని మాట్లాడారు. ఏ సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే తప్పక పరిష్కరిస్తానని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎంత కృషి చేశారో నాకు తెలుసునని అందరిని నా గుండెల్లో పెట్టుకోని చూస్తానని, ఎవరు కూడా ఎలాంటి అపోహలకు లోను కావద్దని అన్నారు. మొన్న జరిగిన ఎన్నికలు నా జీవన్మరణ సమస్య అని, మొన్నటి ఎన్నికల్లో గెలవలేక పోతే నాకు రాజకీయ జీవితం ఉండేది కాదని గుర్తు చేస్తూనే, నన్ను రాజకీయాలలో నిలదొక్కు నేల చేసిన మీ అందరి గుండెల్లో పెట్టుకొని ఓటు వేసి గెలిపించిన మీ అభిమానాన్ని చూస్తే నేను మీకు ఎంతో రుణపడి సేవ చేసుకునే అదృష్టాన్ని మీరు నాకు ఇచ్చారని కార్యకర్తల ముందు, ఆర్యవైశ్య సంఘం సభ్యుల ముందు తన గుండెల్లో ఉన్న ఆవేదనను బయట పెట్టుకున్నారు. పార్టీ కార్యకర్తలు ఎవరైనా వ్యాపారాలలో తల దూర్చి బ్లాక్ మెయిల్ కు పాల్పడినట్లు అయితే అట్టి విషయాలు నేరుగా నా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే నివారిస్తాను కానీ మీరు నాకు తెలుపక పోవడం మూలంగా సమస్య పెద్దది అవుతుంది కానీ పరిష్కారం కావు అని అంటూనే కార్యకర్తలు ఎవరు కూడా బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, దేవరకొండ మున్సిపాలిటీ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుదర్ రెడ్డి, కొండమల్లేపల్లి దేవాలయ కమిటీ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సభ్యులు ఎం ఏ సిరాజ్ ఖాన్, ఉప సర్పంచ్ గంధం సురేష్, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వేమన్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# బొడ్డుపల్లి మల్లేష్ మృతి టిడిపికీ తీరని లోటు

## టీడీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్




మునుగోడు, మేజర్‌న్యూస్ : బొడ్డుపల్లి మల్లేష్ మృతి టిడిపి పార్టీకీ తీరని లోటు అని టీడీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందిన మునుగోడు మండలం ఉకోండికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి మల్లేష్ కుటుంబ సభ్యులను ఆదివారం టీడీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి జక్కలి ఐలయ్య యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. టీడీపీ బలోపేతం కోసం మల్లేష్ ఎంతో కృషి చేసాడని అయన గుర్తుకు చేశారు. అయన మరణం కుటుంవానికి తీరని లోటు అన్నారు. మల్లేష్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందగాని చెప్పారు. అయన టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మక్కన అప్పారావు, మండల నాయకులు పొదపంగి సైదులు, సింగం గిరిధర్, ఇటుకలపాటి ఆరోగ్యం, సత్తయ్య, ఏట్టయ్య జగన్నాధం, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# ఉద్యమకారుడు ఓరుగంటి సత్యనారాయణ ఆధ్వర్యంలో చీరల పంపిణీ



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : క్రిస్టమస్ పండుగ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ఎమ్మెల్యే మందుల సామెల్ సహచరుడు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ తన సొంత ఖర్చులతో ఎమ్మెల్యే మందుల సామెల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన సందర్భంగా ఎమ్మెల్యే సూచనల మేరకు క్రిస్టియన్ సోదరీమణులకు ఆదివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని సిఎస్సి చర్చిలో నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఓరుగంటి సత్యనారాయణ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని సోదరీమణులకు నూతన వస్త్రాల ను పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సోదరీమణులు బెజ్జం దేవకర్ణ, హేమలత, మనిషా, అనుష, శ్రీలత, చంద్రమ్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందజేయాలని ఎమ్మెల్యేకు విన్నపం

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామం ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ సమస్యలను వివరించడం జరిగినది.



మల్కాపురం గ్రామంలో బస్సులు రావాలని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్టంపల్లి జంగయ్య, సుక్క కృష్ణ, రవీందర్ పాల్గొన్నారు.

## నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ఘన సన్మానం



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆదివారం మునుగోడు నియోజకవర్గంలోని పలు కార్యక్రమాలకు హాజరు అయిన మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని అన్ని మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు మునుగోడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని సన్మానించినారు. ఎమ్మెల్యేను సన్మానించన వారిలోమునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, చౌటుప్పల్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మర్రిగూడేం మండల అధ్యక్షులు ముద్దం నర్సింహా, చండూర్ మండల అధ్యక్షులు కోడి గిరి బాబు, నాంపల్లి మండల అధ్యక్షులు కోమ్ము భిక్షం, సంస్ధాన్ నారాయణపురం అధ్యక్షులు ఏపూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ చర్యలు ఉపసంహరించుకోవాలి




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : పార్లమెంట్ సభ్యులను అప్రజాస్వామికంగా సస్పెండ్ చేసి కేంద్ర బిజెపి ప్రభుత్వ నియంతృత్వ చర్యలకు పాల్పడిందని (పివైఎల్) పట్టణ కార్యదర్శి పగడాల శివ ఆరోపించారు. ఆదివారం పోచంపల్లి పట్టణ కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల పార్లమెంట్‌లో చోటు చేసుకున్న పొగ బాంబు ఘటనపై సమగ్ర చర్చ జరగాలని డిమాండ్ చేశారు. ఈ దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు. పార్లమెంటుకే రక్షణ లేకపోతే సామాన్య ప్రజలకు రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. దీనిపై స్పష్టమైన సమాధానం చెప్పకుండా ప్రతిపక్ష పార్టీల నోరు నొక్కేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. బిజెపి వైఖరి ఎండగడుతూ ప్రశ్నిస్తున్న 146 మంది పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చెయ్యడాన్ని అఖిలపక్ష పార్టీలుతీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా పార్లమెంటులో బిజెపి నిరంకుశంగా వ్యవహరించడాన్ని వ్యతిరేకిస్తూ నిరసనలు దేశవ్యాప్తంగా చేస్తున్నామని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద, ప్రజా వ్యతిరేక పరిపాలన కొనసాగిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ పట్టణ నాయకులు చెల్లా ధనరాజ్, దేవతల మహేష్, పి.సూరిబాబు, డి.మహేష్, నరసింహా, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలికల హాస్టల్‌లో దుప్పట్ల పంపిణీ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మచ్చ నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌లో 67 విద్యార్థినిలకు దుప్పట్ల పంపిణీ ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ మచ్చ నరసింహ గౌడ్, సేవా దృక్పథాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ రేగుబాల నరసయ్య యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, హాస్టల్ వార్డెన్ సోనీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్లపల్లి భరత్ గౌడ్, తెలుగుదేశం పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు బందారపు బిక్షపతి గౌడ్, తెలుగుదేశం పార్టీ నాయకులు శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన జర్నలిస్టులు

## మీ అందరి అభిమానంతో గెలిచాను

## ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి పట్టణంలో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కృతజ్ఞత సమావేశంలో పాల్గొని మాట్లాడిన అనంతరం కొండమల్లేపల్లి విలేఖరుల సంఘం సభ్యులు ఎమ్మెల్యే బాలునాయక్ ను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా శాసనసభ్యులు బాలునాయక్ మాట్లాడుతూ మండలంలో ప్రజలందరూ అభిమానంతో పాటు జర్నలిస్టులు అందరూ కూడా అభిమానంతో ఆదరించడం మూలంగానే నేను ఈరోజు ఈ స్థాయిలో ఎమ్మెల్యేగా గెలవడం జరిగిందని, మీ అభిమాన కృతజ్ఞత కు నేను ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి మిమ్ములను కలుస్తాను అంటూ, మీ సమస్యలు తీరుస్తాను అంటూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సైతం పాల్గొన్నారు. సన్మానం చేసిన వారిలో కొండమల్లేపల్లి పట్టణ ప్రముఖ విలేఖరులు ఎం.శ్రీనివాస్ రెడ్డి, డి.అశోక్, బి.శ్రీనివాస్ యాదవ్, బి.వెంకటరమణ యాదవ్, ఎండి చాంద్ పాషా, వెంకటేశ్వర్లు, చిలువేరు శ్రీధర్, బి ముత్యాలు, మోహిన్, అంజి, గిరి తదితరులు ఉన్నారు.

# కిరణ్ కుమార్ రెడ్డికి ఎంపీ టికెట్ ఇవ్వాలి

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి భువనగిరి ఎంపీ టికెట్ ఇవ్వాలని యూత్ కాంగ్రేస్ జిల్లా నాయకులు నకిరేకంటి నరేష్ కుమార్ అన్నారు. ఆదివారం శాలిగౌరారం మండల ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు లోడంగి మహేష్ అధ్యక్షతన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2007 నుండి యూత్ కాంగ్రేస్ పార్టీలో క్రియాశ్రీలకంగా పనిచేసిన కిరణ్‌కుమార్ రెడ్డి రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలోని 3 రాష్ట్రాలలో యూత్ కాంగ్రేస్ బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. అనునిత్యం ప్రజల మద్యలో ఉంటూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తున్నారన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రేస్ అభ్యర్ధుల గెలుపు అహర్నిశలు పనిచేశారని, కిరణ్ కుమార్‌కు ఎంపీ టికెట్ కేటాయిస్తే జిల్లా మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. భువన గిరి పార్లమెంట్ పరిధిలో నిత్యం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నాడని కిరణ్ కుమార్ రెడ్డి పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి అధిష్టానం ఎంపీ టికెట్ ఇవ్వాలని వారు కొరారు. ఈ కార్యక్రమంలో మారోజు ఉదయ్, గుత్తా రవీంధర్ రెడ్డి, బొల్లికొండ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధిలో టీడీఎఫ్ కీలక భూమిక పోషించనుంది : ప్రొఫెసర్ కోదండరాం

● ఘనంగా టీడీఎఫ్ 'ప్రవాసి తెలంగాణ దివాస్ ● ప్రతి ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నాం: టీడీఎఫ్

● ప్రవాసీ తెలంగాణ దివాస్' పాల్గొన్న వివిధ రంగాల ప్రముఖులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం.. ఇకపై రాష్ట్రాభివృద్ధిలో ప్రధాన భూమిక వహించనుందన్నారు ప్రొఫెసర్ కోదండరాం. ఈ మేరకు ఆదివారం తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం (టీడీఎఫ్) 7వ 'ప్రవాసీ తెలంగాణ దివాస్' కార్యక్రమం హైదరాబాద్ రవీంద్రభారతీలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరాం,మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ..తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న టీడీఫ్ బృందాన్ని ఆయన అభినందించారు.ఎన్నారై పాలసీ గురించి ఎన్ని సార్లు మొరపెట్టుకున్న గత ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని ఆయన విమర్శించారు. కొత్త ప్రభుత్వం లో స్వేచ్ఛగా బతికే అవకాశం కలిగిందని కోదండరాం అన్నారు. ఎన్ఆర్ఐ పాలసీపై ముందడుగు వేయాలని కోరారు. అనంతరం కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి టిడిఎఫ్ వెన్నుదన్నుగా నిలిచింద న్నారు. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో చేస్తున్న సేవా కార్యక్రమాలను అయన కొనియాడారు. చేపట్టిన అనేక కార్యక్రమాల్లో తాను కూడా పాలుపంచుకున్నట్టు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. తెలంగాణ యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించాలని ఆయన సూచించారు. దూర దేశాల్లో ఉన్నప్పటికీ సొంత ఊర్లను మరచిపోని తెలంగాణ బిడ్డలని ఆయన చెప్పారు. ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) అధ్యక్షురాలు సంధ్య మాట్లాడుతూ .. తెలంగాణ ప్రజల భాగస్వామ్యంతో టీడీఎఫ్ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు. రాజకీయాలకు అతీతంగా, తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం (టీడీఎఫ్) అధ్యక్షుడు దివేష్ అనిరెడ్డి తెలిపారు.తెలంగాణ ప్రజలకు అవసరమైన విద్య, వైద్య, ఉపాధి, వ్యవసాయ రంగ సేవలను అందించడానికి టీడీఎఫ్ ప్రతి ప్రభుత్వంతో కలిసి పనిచేస్తోందని, తమది లాభాపేక్షలేని స్వచ్ఛంద సంస్థ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, టీడీఎఫ్ పూర్వ అధ్యక్షురాలు కవిత చల్లా, టీడీఎఫ్ యూఎస్ఏ - ఇండియా బృందం పాల్గొన్నారు. టీడీఎఫ్ - యూఎస్ఏ అధ్యక్షుడు డాక్టర్ దివేష్ అనిరెడ్డి, టీడీఎఫ్ పూర్వ అధ్యక్షురాలు కవిత చల్లా, టీడీఎఫ్ ఇండియా చైర్మెన్ రణధీర్ బద్దం, టీడీఎఫ్ ఇండియా అధ్యక్షుడు వట్టే రాజరెడ్డి, ఉపాధ్యక్షుడు గోనా రెడ్డి, అడ్వైజర్ డీపీ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్, జై కిషన్ చైర్ పటి నరేందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ మట్ట రాజేశ్వర్ రెడ్డి, జయింట్ సెక్రటరీ శివంత్ రెడ్డి, పీటీడీ కన్వీనర్ వినిల్ అడుదొడ్ల, పీటీడీ కో-ఆర్డినేటర్ అంజు త్రివేణి, స్కిల్ డెవలప్మెంట్ చైర్ శాంతి కుమార్ వుట్ట, రీజినల్ కో-ఆర్డినేటర్ సుశీల్ కొండ్ల, రీజినల్ కో-ఆర్డినేటర్ అమర్ కోమటిరెడ్డి, జై కిషన్ కో-ఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ గజ్జుల, రణధీర్ బద్దం, పాటి నరేందర్, మట్టా రాజేశ్వర్, వినీల్ ఒడుదిడ్ల, ఆంజూ త్రివేణి,సుశీల్, అమర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# హిందువుల పరిరక్షణ బీజేపీతో సాధ్యం కాదు

## తెలంగాణ ఏకం సనాతన్ భారత్ దళ్ అధ్యక్షులు రాజీవ్ షా



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశంలో మెజారిటీ స్థాయిలో ఉన్న హిందువులకు సంక్షేమ పథకాల అమలులోబిజెపి పార్టీ తీవ్ర అన్యాయం చేస్తుందని తెలంగాణ ఏకం సనాతం భారత్ దళ్ అధ్యక్షులు రాజీవ్ షా పేర్కొన్నారు. ఈ మేరకు హైదర్ గూడా లోని ఎన్ఎస్ఎస్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం.కె చతుర్వేది, మీడియా కోఆర్డినేటర్ వినయ్ కుమార్ శర్మలతో కలిసి వారు మాట్లాడారు. ఎక్ జుట్ జమ్ము పేరుతో ఉన్న తమ సంస్థను ,భారత ఎలక్షన్ కమిషన్ సెక్షన్ 29 ఏ ఆఫ్ ఆర్పి యాక్ట్ 1951 ప్రకారం ఏకం సనాతం భారత్ దళ్ పార్టీగా మార్చామని వెల్లడించారు. తమ పార్టీ ద్వారా తెలంగాణలో జరగబోయే పార్లమెంట్ ఎలక్షన్ల తో పాటు దేశవ్యాప్తంగా ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాలలో పోటీ చేయనున్నామని వెల్లడించారు. ప్రత్యేకంగా జమ్మూ రాష్ట్రంలో జరిగే ఎలక్షన్లలో అభ్యర్థులను తమ పార్టీ తరవున నిలువుతున్నామని చెప్పారు. దేశంలో ఇప్పుడున్న పార్టీలు హిందువుల మనోభావాలకు అనుగుణంగా నడుచుకోవడం లేదని ఆవేదన చెందారు. జనాభాలో అత్యల్ప శాతం ఉన్న మైనారిటీలకు కొమ్ము కాస్తూ ,హిందువుల సంక్షేమాన్ని గాలికి వదిలేసాయని అన్నారు కాశ్మీర్ లో ముస్లింలు 95 శాతం, హిందువులు 5 శాతం ఉన్న ... ముస్లింలే మైనారిటీలుగా కొనసాగుతున్నారని తెలిపారు. కనుక హిందువులకు జరుగుతున్న అన్యాయాలను వ్యతిరేకించేందుకు తాము ఎన్నికలలో పోటీ చేస్తున్నామని పేర్కొన్నారు. తాము హిందువుల సనాతన ధర్మాన్ని ,సంస్కృతిని కాపాడేందుకు కంకణ బద్ధులమై ఉంటామని వెల్లడించారు.

# మతసామరస్యానికి ప్రత్యేకంగా గార్వి ఉత్సవాలు : ఎమ్మెల్యే వివేకానంద



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : మతసామరస్యానికి ప్రత్యేకగా గార్వి ఉత్సవాలు నిలుస్తున్నాయని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కేపీ వివేకానంద పేర్కొన్నారు. ఆదివారం 129-సూరారం డివిజన్ పరిధి నెహ్రూ నగర్ లో గౌస్ - ఈ- పక్ దర్గా నందు నిర్వహించిన గ్యార్మి ఉత్సవాలకు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక గ్యార్వి షరీఫ్ ఉత్సవాలు జరువుకుంటామని, అందరూ సామరస్యంగా జరువుకునే వేడుక, ఎంతో పవిత్రంగా కొలిచే గ్యార్వి షరీఫ్ ఉత్సవంను భక్తి శ్రద్ధలతో, శాంతియుతంగా జరువుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షులు వుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, సీనియర్ నాయకులు ప్రభుదాస్, జమీల్, దశరథ్, మంజూర్ భాయ్, ఖదీర్, సమీర్, సిరాజ్, ఖయ్యుం, నారాయణ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ నాయకులు శ్రీ కోలన్ గోపాల్ రెడ్డిని కలిసిన కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్తో పాటు 12వ డివిజన్ నాయకులు, అయ్యప్ప మాల ధారులు ఆదివారం సీనియర్ నాయకులు శ్రీ కోలన్ గోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ శబరిమల అయ్యప్ప స్వామి దివ్య ప్రసాదాన్ని అందజేశారు.

# కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు




నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలు చేపట్టి, ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 సూరారం డివిజన్ సంజయ్ గాంధీ నగర్ వివిధ పార్టీల వాసులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుండడంతో అమృత్(లడ్డు) వారి మిత్రబృందం నారాయణ, శివ, శ్రీనివాస్ రాజు, రామకృష్ణ, బాబులు, కిరణ్, సాయి రామ్ లతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# హన్మంత్ రెడ్డిని కలిసిన రామారావు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంతరెడ్డిని ఆదివారం నిజాంపేట్ వెంకట్రాయి నగర్ దామ రామారావు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ప్రసాదాన్ని అందజేశారు. ఆయనకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని, మునుముందు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని రామారావు ఆకాంక్షించారు.

## అనుమతి లేకుండా డ్రగ్స్‌ను తయారు చేస్తున్న ఫ్యాక్టరీ మీద దాడులు నిర్వహించిన డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఖమ్మం జిల్లాలోని తల్లాడ మండలంలోని అన్నారుగుడేం గ్రామంలో టి.ఎస్.ఐ.ఐ.సి. ఇండస్ట్రియల్ పార్క్‌లో అనుమతి లేకుండా అక్రమంగా డ్రగ్స్‌ను తయారు చేస్తున్న ఫ్యాక్టరీమీద డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిష్ట్రేషన్ అధికారులు శనివారం దాడులు నిర్వహించడం జరిగిందని డైరెక్టర్ జనరల్ వి.బి.కమలాసన్‌రెడ్డి తెలిపారు. తమ అధికారులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు స్థానిక పోలీసుల సహకారంతో ఏలాంటి అనుమతి లేకుండ ఆస్‌పెన్ బయో ఫార్మా డ్రగ్స్‌ను తయారు చేస్తున్న ఫ్యాక్టరీమీద డి.సి.ఏ. డిప్యూటీ డైరెక్టర్ సి. రాజవర్ధన్ చారి,అసిస్టెంట్ డైరెక్టర జి. ప్రసాద్,డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ కె.దేవేందర్‌రెడ్డి,సి.హెచ్. అనిల్‌కుమార్,సంపత్‌కుమార్ బృందంకల్సి అనుమతి లేకుండ కొనసాగుతున్న ఫ్యాక్టరీమీద దాడులు నిర్వహించి,935 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు,చట్ట విరుద్ధంగా ఫ్యాక్టరీని నడుపుతున్న సదరు డ్రగ్స్ కంపెనీ యాజమాన్యంమీద తగిన చర్యలు తీసుకుంటామని డైరెక్టర్ జనరల్ వి.బి.కమలాసన్‌రెడ్డి తెలిపారు.

## ఆదరణ చూసి ఓర్వలేక అక్రమ కేసులు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాడోజు శ్రీకాంత్ రాజుపై ఉన్న ప్రజల ఆదరణ చూసి ఓర్వ లేకనే అతనిపై అక్రమ కేసులు బనాయించారని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజు అన్నారు. ఆదివారం మోత్కూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పేద, మధ్య తరగతి వార్గల ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాఉల నిర్వహిస్తూ ప్రజల ఆదరణ పొందుతున్న శ్రీకాంత్ రాజుపై ప్రజల ఆదరణ ఎక్కువవుతుండడంతో రాజకీయంగా ఎదుగుతాడనే భయం, కక్షతో అతనిపై దిగజారుడు ఆరోపణలు మోపి, అక్రమ కేసులు బనాయించడం సమంజసం కాదన్నారు. భూదాన్ పోచంపల్లి లో సర్వే నెంబర్ 33లో తమ పేరు మీద ఉప్ప 17 గుంటల భూమి విక్రయం విషయంలో గొడవ జరిగితే గిట్టని వారు వేరే రకంగా చిత్రీకరించి కుట్ర పన్నారని అన్నారు. అంతర్ రాష్ట్రం నుంచి రాలేదని, ఈ ప్రాంతానికి చెందిన వారమని, తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని వివరించారు. భూ వివాదం తప్ప నేరాలు లేవని అందరికీ సహాయం చేసే వ్యక్తిత్వం గలవారమని, తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని వివరించారు. భూ వివాదం తప్ప వేరే నేరాలు లేవని అందరికీ సహాయం చేసే వ్యక్తిత్వం గలవాడని అన్నారు. నేడు శ్రీకాంత్ రాజు జన్మదినం ఉన్నందున వేడుకలకు రాకుండా కస్టడీ పిటిషన్ వేసి బెయిల్ రాకుండా చేశారని ఆరోపించారు. 9వ తేదీ తన కారు షోరూంలో ఉన్నప్పటికీ కారును సీజ్ చేసినట్లు తప్పుడు సమాచారం ఇచ్చారని దీనికి సంబంధించి సిసి ఫుటేజ్ కూడా తమ వద్ద ఉందనిఅన్నారు. పేదలను ఆదుకోవడమే కాకుండా, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు పరువురికి ఇండ్లు కట్టించిన శ్రీకాంత్ రాజు పై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని ఆరాధ్య ఫౌండేషన్ ప్రతినిధులు ఈ సందర్భంలో డిమాండ్ చేశారు. శ్రీకాంత్ రాజుపై ఎన్ని అక్రమ కేసులు బనాయించిన సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చిరస్మరణీయంగా కొనసాగుతూనే ఉంటాయని అన్నారు. మొదటి నుంచి కూడా తాము ఏపార్టీకి వ్యతిరేకం కాదని, పార్టీలకతీతంగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాఉల విరివిగా నిర్వహిస్తున్నప్పటికి గిట్టనివారే అక్రమ కేసులు, తప్పుడు కేసులు, తప్పుడు ఆరోపణలు సృష్టించి ఆయన వ్యక్తిత్వాన్ని ఫౌండేషన్ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని అన్నారు. నిజా నిజాలు గ్రహించి తక్షణమే శ్రీకాంత్ రాజుపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి విడుదల చేయాలని అన్నారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని తెలిపారు. ఇకమీదట రాజకీయాల్లోకి రానున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో ఫౌండేషన్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు తాడోజు ఆచారి, రాష్ట్ర కమిటీ ప్రతినిధులు డాక్టర్ ఏ లక్ష్మణాచారి, బుంగపట్ల యాకయ్య, యాదాద్రి జిల్లా యూత్ కమిటీ అధ్యక్షుడు కొమ్ము లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ విప్‌ను సన్మానించిన మున్నూరు కాపు సంఘం సభ్యులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని సన్మానించిన మున్నూరు కాపు సంఘం సభ్యులు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని మున్నూరు కాపు సత్రంలో సంఘం సభ్యులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని సన్మానించారు. ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందినందుకు శుభాకాంక్షలు, తెలిపి ఆలేరు అభివృద్ధికి కృషి చేయాలని మున్నూరుకాపులు కోరారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ నా గెలుపుకు కృషి చేసిన మున్నూరు కాపు కులస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలకి సేవకుడిగా పనిచేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని బీర్ల ఐలయ్య తెలిపారు.

## పంచమిత్ర గ్రూప్ ఆఫ్ ఎంటర్‌ప్రైజెస్ ప్రారంభోత్సవం

### ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి పట్టణంలో పంచమిత్ర గ్రూప్ ఆఫ్ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పంచమిత్ర సూపర్ మార్కెట్‌ను ఆదివారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తమ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. 10 మందికి ఉపాధిని కల్పిస్తూ తాను ఉపాధిని పొందుతూ తన సూపర్ మార్కెట్లో కొనుగోలు చేసిన ప్రతి వినియోగ దారునికి ఎంతోకొంత రిటన్ కమిషన్లు పొందేలా వినూత్న రీతిలో సాఫ్ట్వేర్ ద్వారా లాభాలను అందించే సమస్త కొండమల్లేపల్లి పట్టణంలో ప్రారంభోత్సవం చేయడం ప్రథమం. పంచమిత్ర గ్రూప్ అనే కంపెనీ అన్ ఎంప్లాయిమెంట్ తగ్గించి ఎంప్లాయి మెంట్ కల్పించడం కోసం ఏర్పాటుచేసిన సంస్థ అని నిర్వాహకులు తెలిపారు. ఇందులో ప్రతి ఒక్కరు పార్ట్ టైం లేదా ఫుల్ టైం ఉద్యోగం చేస్తూ ఆదాయం సంపాదించుకునే అవకాశాన్ని కల్పిస్తుంది అన్నారు. ఈ కంపెనీ ముఖ్య ఉద్దేశం ఆంధ్ర రాష్ట్రంలో, తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మండల కేంద్రంలో ఒక సూపర్ మార్కెట్ ఏర్పాటు చేసి వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కంపెనీ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ సమావేశంలో కంపెనీ వ్యవస్థాపకులు అర్థం సోమేశ్వర్, ఏ.రామకృష్ణతో పాటు సంస్థ ప్రతినిధులు జాగటి జనార్ధన్ జాగటి యాదయ్య, హరికృష్ణ, వీర వెంకటేశ్వర్లు, బోడ హనుమంతు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సూపర్ మార్కెట్ వినియోగదారులు, తదితరులు ఉన్నారు.

## యాదాద్రిలో భక్తజన సందోహం

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి ఆలయ సన్నిధికి భక్తులు పోటెత్తారు. వరుస సెలవులు ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తమ కుటుంబ సభ్యులతో కలిసి యాదాద్రికి తరలివచ్చారు. రద్దీ ఎక్కువగా ఉండడంతో భక్తులు అయోమయానికి ఆయాసానికి గురయ్యారు. ఆలయ సన్నిధిలో సరిపడా వసతులు లేక ఉక్కిరిబిక్కిరి అయ్యారు. సాయంకాలం నాలుగు గంటలకు బ్రేక్ దర్శనం జరుగుతున్న సమయంలో ధర్మ దర్శనం (ఉచిత) కాంప్లెక్స్ నుండి బయట జనం వేచి ఉన్నారు. భక్తులు వేచి ఉండు కాంప్లెక్స్ జనంతో నిండి పోయినది. దర్శనము కోసం మరికొంత జనం రావడంతో లోపలికి పంపించమని ఆలయ సిబ్బంది, పోలీస్‌లతో ఆగ్రహం వ్యక్తం చేసారు. దర్శనం కాసేపు నిలుపుదల చేయడంతో కొండపై బస్టాండ్ పరిసరాల్లో రద్దీ కిక్కిరిసి భక్తులు ఆలయ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. సెలవు దినము కావటంతో బ్రేక్ దర్శనం కు వెళ్లడానికి భక్తులు ఎక్కువ సంఖ్యలో ఆసక్తి చూపించారు. వందలకొద్ది భక్తులు బ్రేక్ దర్శనం టికెట్లు తీసుకొనిఆలయ మాడవీధిలో నిరీక్షించారు. ఉత్తర రాజగోపురం చెంత నుంచి లడ్డు ప్రసాదంగా కౌంటర్ వరకు క్యూ లైన్ ఏర్పడినది. సుమారు బ్రేక్ దర్శనము గంటన్నర పాటు సమయం పట్టింది. ఆలయ అధికారులు వచ్చిన భక్తులకు సరిపడా వసతులు కల్పించలేక ఆయాసం, గందరగోళానికి గురయ్యారు. ఆదివారం సెలవు కావడంతో యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. దీనితో స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు 3 గంటలు, ప్రత్యేక దర్శనానికి దర్శనానికి దాదాపు గంట నర సమయం పడుతుంది. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ప్రసాద విక్రయశాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద విష్ణుపుష్కరణి, కారు పార్కింగ్, బస్ స్టాండ్‌లో భక్తుల సందడి నెలకొంది. ఆదివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 56,65,442.



## వేణుగోపాలస్వామి అవతారంలో స్వామి వారు భక్తులకు దర్శనం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో అధ్య యనోత్స వాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అధ్యయనోత్సవాల్లో భాగంగా రెండో రోజు స్వామివారు వేణుగోపాలస్వామి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వేణుగోపాలస్వామి అవతారంలో ప్రధాన ఆలయ తిరువీధుల్లో స్వామివారు ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు. మరోవైపు ఆలయ అర్చకులు స్వామి వారిని వేణుగోపాలస్వామి అలంకారంలో చూడ ముచ్చటగా తీర్చిదిద్దారు. ప్రత్యేకమైన పూలతో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వజ్ర వైఢూర్యాల ధరించిన స్వామివారు ఆలయ తిరువీధులో ఊరేగుతూ దగదగ మెరిసిపోయారు. లోక కల్యాణం కోసం స్వామివారు వేణుగోపాలస్వామి అవతారం ఎత్తారని ఆలయ అర్చకులు తెలిపారు.

## తాటి బెల్లం టీ ఆరోగ్యానికి ఎంతో మేలు

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : తాటి బెల్లం టీ ఆరోగ్యానికి ఎంతో మేలు అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. అదివారం మునుగోడు మండల కేంద్రంలో తాటి బెల్లం టీ షాప్‌ను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించినారు. అనంతరం షాపు యాజమాన్యం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ జిల్లా డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజు, మండలంలోని పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేముల వీరేశంను సన్మానించిన టిడిపి నాయకులు



రామన్నపేట, మేజర్ న్యూస్ : ఇటీవల నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందిన వేముల వీరేశంను, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహా, నకిరేకల్ టిడిపి ఇంచార్జ్ యాతకుల అంజయ్య, టిడిపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డిలు మర్యాద పూర్వకంగా కలసి వేముల వీరేశం నుకలిసి శాలువాతో సత్కరించి పూలబొక్కేను అందజేశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ మండలంలోని సమస్యలు ధర్మారెడ్డిపల్లి కాలువ, పిల్లయిపల్లి కాలువ, పలు సమస్య లు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కార్యదర్శి నక్క రామ్ భనేశ్, రామన్నపేట టీడీపీ మండల అధ్యక్షులు నీల యాదయ్య, టి.యన్.యస్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి గణేష్, టిడిపి తెలుగుయువత అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్, నాయకులు అప్పం రామేశ్వ రం, సిరిగిరెడ్డి నరసింహా రెడ్డి, పోచబోయిన నరసింహా, పోచబోయిన మల్లేశం, కర్రె మల్లేష్, తాటిపాముల రాజు, కురుమ మహేందర్, బత్తుల సత్యం, నీల నరేష్, నీల హరిబాబు, జవ్వాజు కిశోర్, గుఱ్ఱం అంజయ్య, కునూరు శ్రీనివాస్ పాల్గొన్నారు.